క్లుప్తంగా

విదేశీ విద్యా పథకం మంజూరు చేయాలి



భట్టికి వినతి పత్రం ఇస్తున్న కృష్ణమచారి

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణలో విదేశీ విద్యా పథకానికి దరఖాస్తు చేసుకున్న బీసీ విద్యార్థులందరికి స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమచారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఖమ్మంలో కలిసి వినతి పత్రం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేసి వారి భవిషత్‌కు పునాదులు వేయాలన్నారు.

29న న్యాయవాదులకు తరగతులు

ఖమ్మం లీగల్: నగరంలోని గట్టయ్య సెంటర్‌లో ఉన్న డీపీఆర్‌సీ బిల్డింగ్‌లో న్యాయవాదులకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలపై ఈ నెల 29 ఐఏఎల్ ఆధ్వర్యాన తరగతులను నిర్వహిస్తామని ఐఏఎల్ అధ్యక్షుడు షేక్ లతీఫ్, కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని వినియోగించుకోవాలన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

ఖమ్మంవన్‌టౌన్: యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్‌నాయుడు ఇటీవల అనారోగ్యానికి గురై విశ్రాంతి తీసుకుంటుండగా.. శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఖమ్మంలోని ఆయన నివాసంలో పరామర్శించారు. సత్తుపల్లిలో తన గెలుపుకోసం విశేష కృషి చేసిన మనోహర్‌నాయుడుకు అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. శెట్టి రంగారావు, రాపర్తి శరత్ తదితరులున్నారు.

ఆర్థిక సాయం

ఖమ్మంమయూరిసెంటర్: టీ అమ్ముకుని జీవనం సాగిస్తున్న కొండ పుల్లమ్మ దంపతుల కుమార్తె, దివ్యాంగురాలు అయిన రాశి వివాహం కోసం కమాన్‌బజార్ వ్యాపారస్తులు ఆర్థిక సాయం చేశారు. ఈమేరకు వ్యాపారులు నిధులు సమకూర్చి శుక్రవారం కార్పొరేటర్ కమర్తపు మురళి చేతులమీదుగా పుల్లమ్మ కుటుంబానికి రూ.54,132లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతా రాజబాబు, కమర్తపు కిరణ్, మాదవ్, శ్రవణ గుర్రం కవి, ఉదరపు తరానాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి

ఖమ్మం సహకారనగర్: గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ఆ శాఖ ఉన్నతాధికారులు ఇంకా బదిలీల షెడ్యూల్ విడుదల చేయకపోవడంతో ఉపాధ్యాయులు రాష్ట్వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు.

బలిరామ్ హెడ్గేవార్ వర్ధంతి

నేలకొండపల్లి: మండలంలోని కొత్తకొత్తూరులో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వ్యవస్థాపకుడు తొలి సర్ సంఘ్ చాలాక్ పరమ పూజ్యనియ డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ వర్ధంతి కార్యక్రమాన్ని బీజేపీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యాన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా మండల నాయకుడు కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, నాయకులు మూడు రమేష్, బొమ్మ వెంకటేశ్వర్లు, జడ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వరిలో ఆధునిక పద్ధతులు పాటించాలి



వరి సాగును వివరిస్తున్న ఏఓ వాణి

కూసుమంచి: వరి సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలని ఏఓ రామడుగు వాణి కోరారు. శుక్రవారం పాలేరు గ్రామంలో సీడ్ కమ్ ఫెర్టీ డ్రిల్ ద్వారా నేరుగా వరి విత్తే పద్ధతితో పాటు డ్రమ్ సీడర్ ద్వారా వరి సాగు చేయూ విధానాన్ని రైతులకు తెలియజేశారు. ఈ పద్ధతుల్లో వరి సాగులో పంట కాలం తగ్గుతుందని, వ్యయం కూడా ఎకరాకు రూ.8వేల వరకు ఆదా చేయొచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సౌమ్య, ప్రియాంక, నిఖిల, రైతులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యంగా..



ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

ప్రకృతి ఇచ్చిన గొప్ప వరం యోగా అని, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ యోగా చేయాలని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాలు, కార్యాలయాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువులు, ప్రముఖ సంస్థల బాధ్యులు పలు రకాల యోగాసనాలు వేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. యోగాను జీవన విధానంలో ఒక భాగంగా చేసుకునే దిశగా పూనుకోవాలని పిలుపునిచ్చారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంలీగల్: జిల్లా న్యాయశాఖ ఆధ్వర్యంలో యోగాసనాలు వేస్తున్న జిల్లా జడ్జి రాజగోపాల్



ఖమ్మంస్పోర్ట్స్: పెవిలియన్ గ్రౌండ్‌లో పాదం యోగా కేంద్రం ఆధ్వర్యాన..



తిరుమలాయపాలెం: పిండిప్రోలు పాఠశాలలో.. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యుల యోగాసనాలు



ఖమ్మంక్రైం: పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో యోగాసనాలు



ఖమ్మంస్పోర్ట్స్: రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యాన..



ఖమ్మం మామిళ్లగూడెం: సర్దార్ వల్లభాయి పటేల్ స్టేడియంలో బీజేపీ నేతలు



కూసుమంచి ఉన్నత పాఠశాలలో..



కామేపల్లి: రైతువేదికలో అవగాహన కల్పిస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారి చందన



ఖమ్మంఅర్బన్: బ్లూమింగ్ మైండ్స్ పాఠశాలలో..



ఖమ్మంమయూరిసెంటర్: లకారం ట్యాంక్‌బండ్‌పై యోగా పరివార్ ఆధ్వర్యాన



ఖమ్మం సహకారనగర్: స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో యోగా చేస్తున్న చిన్నారులు



ఖమ్మం సహకారనగర్: శ్రీ వివేకానంద విద్యానికేతన్ హైస్కూల్‌లో..



హార్వెస్ట్ పాఠశాలలో యోగా దినోత్సవంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి



రెజొనెన్స్ శ్రీనగర్‌లో యోగా దినోత్సవంలో డైరెక్టర్ శ్రీధర్‌రావు, ఉపాధ్యాయులు



సర్వజ్ఞ పాఠశాలలో యోగా చేస్తున్న డైరెక్టర్ ఆర్‌వీ నాగేంద్రకుమార్, తదితరులు



ఖమ్మంమయూరిసెంటర్: సిద్ధార్థ యోగా విద్యాలయం ఆధ్వర్యాన ఆసనాలు..



న్యూవిజన్ పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



న్యూ ఇరా పాఠశాలలో..

వైభవంగా విష్ణు సహస్ర పారాయణం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హరిబాబు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని బైపాస్ రోడ్‌లో ఉన్న ఉషా హరి కన్వెన్షన్‌లో శ్రీశ్రీశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన శుక్రవారం సామూహిక విష్ణు, లలిత సహస్ర పారాయణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నగరంలోని వికాస తరంగిణి సభ్యులు, వివిధ లలిత పారాయణ గ్రూపులు, భక్తులు, విశ్వ హిందూ పరిషత్, వివిధ వైష్ణవ సంఘాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఈశ్వరప్రగఢ హరిబాబు, కల్లకుండ్ల కోదండరామాచార్యులు, కపిలవాయి అచ్యుత రామారావు, హెచ్‌వీఎల్ ప్రసాద్‌బాబు, వనం కృష్ణవేణి, సురావజ్జుల వాసు శర్మ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న మేయర్ నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30, 32, 33, 35, 36, 46, 47, 48 డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు మంజూరు కాగా శుక్రవారం మేయర్ పునుకొల్లు నీరజ అందజేశారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, నాయకులు బాలగంగాధర్ తిలక్, బాణాల లక్ష్మణ్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, కొమరయ్య, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దాడిని ఖండించండి

ఖమ్మంమయూరిసెంటర్: నిర్భయ లాంటి కఠినమైన చట్టాలు వచ్చినా మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు తగ్గడంలేదని, రాష్ట్రంలో చెంచు మహిళపై జరిగిన పాశవిక దాడిని ఖండించాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర కోశాధికారి ఝాన్సీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోలాపూర్ నియోజకవర్గం చెంచుగూడెంలో చెంచు ఈశ్వరమ్మపై దాడి చేయడంతో పాటు వివస్త్ర చేసి చిత్రహింసలకు గురిచేయడం యావత్ సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

కలెక్టర్‌ను కలిసిన పూర్వ వీఆర్వోలు, వీఆర్‌ఏలు



కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న దివ్యాంగులు

ఖమ్మం సహకారనగర్: ఏళ్లుగా తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పాటుపడాలని పూర్వ వీఆర్‌ఓల సంఘం నాయకులు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను కోరారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఆయనను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు ఆధ్వర్యాన కలిసి తమను రెవెన్యూ శాఖ నుంచి తప్పించడం, ఇతర శాఖల్లో కేటాయింపుతో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. నాయకులు బంకా కృష్ణ, జానీమియా, వెంకన్న, ధరావత్ భాస్కర్, రాజరత్నం, రాంబాబు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, పూర్వ వీఆర్ఏల సంఘం బాధ్యులు కూడా కలెక్టర్‌ను పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు చల్లా లింగరాజు, కోటేశ్వరరావు, జమాల్, వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ సంఘాల నాయకులు...

ఖమ్మం మామిళ్లగూడెం: కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జన్మదినం సందర్భంగా వివిధ సంఘాల నాయకులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఖమ్మం 27వ డివిజన్‌కు చెందిన పల్లి ఉపేందర్ తదితరులతో పాటు దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కుంచం ఉప్పలయ్య, నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ అంబేద్కర్ సేవా సంఘం వ్యవస్థాపకులు నారమళ్ల వెంకన్న తదితరులు ఉన్నారు.

నియామకం



నియామక పత్రం ఇస్తున్న సీతారాములు

ఖమ్మంవ్యవసాయం /ఖమ్మంవన్‌టౌన్: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ రిటైల్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు ఫజల్‌ను నగర ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త సీతారాములు శుక్రవారం ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా రిటైల్ కూరగాయల వ్యాపారులు ఫజల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు నరాల నరేష్, మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలను వ్యతిరేకించండి



శిక్షణ తరగతులలో మాట్లాడుతున్న సుబ్బారావు

తిరుమలాయపాలెం: దేశంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే విధానాలను అవలంభిస్తుందని సీపీఎం జిల్లా నాయకుడు మన్నెపల్లి సుబ్బారావు, పిట్టల రవిలు అన్నారు. శుక్రవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సీపీఎం మండల రాజకీయ శిక్షణ తరగతులలో పాల్గొని వారు మాట్లాడారు. మతతత్వ విధానాలతో దేశంలో మత కలహాలు సృష్టించి లబ్ధిపొందే కుట్రలు చేస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో నీట్ పరీక్షలో లీకులు చేసి లక్షలాది మంది విద్యార్థులను అన్యాయం చేసిందని, ప్రజలు కష్టపడి సంపాదించిన సొమ్ముపై అనేక రకాల ట్యాక్సులు వేస్తూ ఆ సొమ్మును అదానీ, అంబానీలకు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, నాయకులు పద్మనాభుల సుధాకర్, కొలిచలం స్వామి, నెరసుల వెంకటేష్, బింగి రమేష్, నరసయ్య, వీరన్న, రేపాకుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదాల పరిష్కారానికి గ్రామ సభలు



పెరికసింగారంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ సురేష్

కూసుమంచి: మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగంశుక్రవారం నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా తొలి రోజు పెరికిసింగారం, గోరీలపాడు, పోచారం, సీతరాంపురం గ్రామాల్లో నిర్వహించగా.. తహసీల్దార్ సురేష్, డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌బీ శ్రీనివాస్‌లు ప్రజల నుంచి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ పేర్కొనగా.. వచ్చే నెల 2వ తేదీ వరకు రెండు టీమ్‌ల ద్వారా ఈ ప్రక్రియ నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు రాము, లింగమూర్తి, సర్వేయర్ రవి, జూనియర్ అసిస్టెంట్లు రమేష్, నాగమణి, వెంకన్న, సత్యనారాయణ, ఉపేందర్, పాల్గొన్నారు.

తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్



ఖమ్మంమయూరిసెంటర్: పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు



ఖమ్మం లీగల్: బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని శుక్రవారం వివిధ సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యాన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆయన అందించిన సేవలను కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్

ప్రభుత్వ లక్ష్యం దిశగా..



సదాశివాపురం ప్రభుత్వ పాఠశాల

ప్రభుత్వ పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణకు కమిటీలు

- ఎకో క్లబ్‌లతో ప్రత్యేక కార్యక్రమాలు
- ప్రతీ ఏడాది వారం రోజుల పాటు నిర్వహణ
- సామాజిక బాధ్యత తెలుసుకునేలా రోజుకో కార్యక్రమం
- 24 వరకు నిర్వహించేలా కార్యచరణ

నేలకొండపల్లి: పాఠశాల విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందించడంతో పాటు క్లబ్‌లతో పర్యావరణ సంబంధిత కార్యకలాపాలు నిర్వహించడంలో వారిని భాగస్వాములు చేసేందుకు ప్రైవేట్ మినహా అన్ని ప్రభుత్వ పాఠశాలలో క్లబ్‌లు ఏర్పాటు చేయాలని విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యాన పర్యావరణం పరిరక్షణే ధ్యేయంగా విద్యార్థిస్థాయి నుంచే అవగాహన కల్పించేందుకు పర్యావరణ (ఎకో) క్లబ్‌లను ఏర్పాటు చేయనున్నారు. కాగా, ఈ కమిటీలు ప్రతీ ఏడాది వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. అందులో భాగంగా ఈ నెల 15 నుంచి 24వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

రోజుకో కార్యక్రమం..

పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్, కూసుమంచి మండలాలోని దాదాపు 250 ప్రభుత్వ పాఠశాలల్లో ఎకో క్లబ్ కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు అందడంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ కమిటీల ద్వారా మొక్కలు నాటించడం, పరిశుభ్రత పాటించడం తదితర చర్యలు చేపడుతున్నారు. తాజాగా వచ్చిన ఆదేశాలు ప్రకారం ఈ నెల 15 నుంచి 24వ తేదీ వరకు రోజుకో కార్యక్రమం చేపడుతున్నారు. ఇందులో భాగంగా చెత్తను తొలిగించడం, ఇంధన శక్తిని ఆదా చేయడం తదితర కార్యక్రమాలు చేపట్టగా.. నేడు (22వ తేదీన) నీటిని పొదుపు చేయడం, 24న ప్లాస్టిక్ నివారణ చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు.

అవగాహన పెంచేందుకు కృషి..



పర్యావరణంపై విద్యార్థులల్లో అవగాహన పెంచేందుకు అన్ని పాఠశాలల్లో తప్పకుండా కార్యక్రమాలు చేపట్టాలి. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ శక్తి, సహజ వనరులను ఆదా చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి వాటికి అలవాటు పడతారు.
– బి.రాములు, ఎంఈఓ

సామాజిక బాధ్యత తెలుస్తుంది..



విద్యార్థులకు చిన్నతనం నుంచే పర్యావరణంపై అవగాహన కల్పించడం వలన వారిలో విద్యార్థి దశ నుంచే సామాజిక బాధ్యత తెలుస్తుంది. విద్యార్థులకు ప్రతీ రోజు ఇలాంటి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తే మరింత బాగుంటుంది.
– టి.సురేష్, పేరెంట్స్ కమిటీ ప్రతినిధి

అన్ని బడుల్లో అమలు చేయాలి..



ప్రభుత్వ లక్ష్యం మంచిదే కానీ.. ఏదో మొక్కుబడిగా కాకుండా అన్ని పాఠశాలల్లో అమలు చేసేలా చూడాలి. ఈ కమిటీలపై ప్రత్యేక అధికారులను నియమించి కార్యచరణను పరిశీలిస్తే ఉపయోగకరంగా ఉంటుంది.
– జి.మస్తాన్, విద్యార్థి సంఘం నాయకుడు